## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ : 30.12.2018.**

# నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## *ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలి*

నగర ప్రజలకు, పోలీసు సిబ్బంది మరియు అధికారులకు 2019 నూతన సంవత్సర శుభాకాంక్షలు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్వహించుకునే వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విజయవాడ నగర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అవాంఛనీయ సంఘటనలకు, అల్లర్లకు తావులేకుండా ముఖ్యమైన ప్రదేశాల్లో పోలీస్ గస్తీ మరియు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాము. నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ వేడుకలను నిర్వహించుకోవడానికి (ది.31.12.2018న రాత్రి) కొన్ని నియమ నిబంధనలను సూచిస్తున్నాము.

- ⇨ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రోడ్లపై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కొన్ని ముఖ్య ప్రదేశాలలో రోడ్ బ్లాక్స్ మరియు చెకింగ్ పాయింట్స్ ఏర్పాటు చేస్తున్నాము. బి.ఆర్.టి.ఎస్. రోడ్డు, ఎం.జి.రోడ్డు, ఏలూరు రోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, ప్రకాశం బ్యారేజీ, ఇన్నర్ రింగ్‌రోడ్డు, ప్రకాశం రోడ్డు లలో ప్రతి 250 మీటర్లకు రోడ్ బ్లాక్స్ మరియు చెకింగ్ పాయింట్స్ ఏర్పాటు చేస్తున్నాము.

- ⇨ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సి.వి.ఆర్, అవుటర్ రింగ్ రోడ్డు మరియు పి.సి.ఆర్ ఫ్లైఓవర్‌లు మూసివేయడం జరుగుతుంది.

- ⇨ **నగరంలో 12 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ది.31.12.18 రాత్రి 8 గంటల నుండి 01.01.2019 ఉదయం 4 గంటల వరకు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని బ్రీత్ ఎనలైజర్‌లను ఉపయోగించి తనిఖీలు చేస్తాము.** తనిఖీలను బాడీవార్న్ కెమేరాల ద్వారా రికార్డు చేయడం జరుగుతుంది. కావున మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, పార్టీ వేడుకలకు వెళ్ళే వారు తప్పనిసరిగా తమతో పాటు మద్యం సేవించని వ్యక్తిని డ్రైవింగ్ కోసం వెంట తీసుకువెళ్ళాలని సూచిస్తున్నాము.

- ⇨ మైనర్‌లు వాహనాలను నడుపుతూ పట్టుబడితే వారి తల్లి దండ్రులను మోటారు వాహన చట్టం సెక్షన్ 182, 183 ప్రకారం భాద్యులను చేస్తు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

- ⇨ తల్లి దండ్రులు తమ పిల్లలు సంతోషంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోడానికి తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి.

- ⇨ మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టబడిన వారి యొక్క వివిరాలను ఆధార్ నెంబర్‌తో సహా పాస్‌పోర్టు, వీసా, జాబ్ వెరిఫికేషన్ తదితర వివరాలకు అనుసంధానం చేయడం జరుగుతుంది.

- ⇨ నూతన సంవత్సరం సందర్భంగా వివిధ సంస్థలు మరియు వ్యక్తులు జరుపతలపెడుతున్న ప్రతి కార్యక్రమానికి పోలీసు మరియు ఫైర్, ఎక్సైజ్, మున్సిఫల్ కార్పోరేషన్, ఎలక్ట్రిసిటీ శాఖల అనుమతి తప్పనిసరి. కార్యక్రమ నిర్వాహకులు తప్పని సరిగా ఆహుతుల భద్రతా మరియు రక్షణ ఏర్పాట్లు చూసుకుంటామని అండర్ టేకింగ్ ఇవ్వాలి.

- కార్యక్రమ నిర్వాహకులు 21 సంవత్సరాలలోపు మైనర్‌లకు మద్యం ఇవ్వరాదు. అలా చేసిన వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది. బార్‌లు, రెస్టారెంట్‌లు, హోటల్స్ మరియు పోలీసు అనుమతి పొంది నిర్వహించుకునే కార్యక్రమాలలో డాన్సులు మరియు అశ్లీల నృత్యాలు నిషేదం. మరియు అసాంఘిక, అసభ్యకర కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

- నూతన సంవత్సరం సందర్భంగా అర్ధరాత్రి 12.30 గంట వరకు వివిధ వ్యాపార సంస్థలు నిర్వహించడానికి పోలీసు అనుమతి తీసుకోవాలి.

- నిర్ణీత సమయాలకు మించి వైన్ షాపులు నిర్వహించే యాజమాన్యంపై చట్టపరమైన తగిన చర్యలు తీసుకొనబడును. మైనర్‌లకు మద్యం విక్రయించకూడదు మరియు వైన్‌షాపులలో సీసీ టీవీలను ఏర్పాటు చేసుకోవాలి.

- 80 డెసిబుల్స్ కంటే ఎక్కువ గల హారన్‌లను గాని మైకులను గాని ఉపమోగించిన వారిపై చట్ట ప్రకారం చర్యతీసుకోవడం జరుగుతుంది.

- ముఖ్యంగా వేడుకల పేరుతో మహిళలను యువతులను ఈవ్‌టీజింగ్ చేయడం, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా అవమానకరంగా, అసభ్యంగా ప్రవర్తించే వ్యక్తులను, మద్యం సేవించి రోడ్లపై అల్లర్లకు పాల్పడే వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

- ప్రత్యేకించి యువకులు విచ్చల విడిగా రోడ్లపై మోటారు వాహనాలను నడపడం, స్పీడ్ డ్రైవింగ్, బైక్‌రేస్‌లు, మద్యం సేవించి వాహనాలు నడుపడం మరియు త్రిపుల్ రైడింగ్ చేయడం అలాగే మోటారు సైకిళ్ళకు సైలెన్సర్లు తీసివేసి శబ్ద కాలుష్యాన్ని పెంచి ఇతరులకు ఇబ్బంది కలిగించడం తదితర చర్యలకు పాల్పడవద్దు.

- బహిరంగ ప్రదేశాల్లో మరియు ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రదేశాల్లో బాణాసంచా కాల్చి పొరుగువారికి ఇబ్బంది కలిగించవద్దని తెలియజేస్తున్నాము.

- రోడ్లపై కేక్ కటింగ్స్ చేసి ప్రయాణీకులకు, వాహనదారులకు ఇబ్బంది కలిగించవదు.

- నూతన సంవత్సరం సందర్భంగా వివిధ సంస్థలు జరిపే కార్యక్రమాలకు రాత్రి 12.30 గంటల వరకు మాత్రమే అనుమతి ఇవ్వబడుతుంది.

- ప్రతి ఒక్కరు తప్పక హెల్మట్ మరియు సీటుబెల్ట్‌ను ధరించాలి లేని ఎడల వారి వాహనాలు సీజ్ చేయబడును.

మరొక్కసారి విజయవాడ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సర ప్రారంభ వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, అల్లర్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలియజేస్తూ, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించి పోలీసులు కఠిన చర్యలు చేపట్టే పరిస్థితి తీసుకురావద్దని తెలియజేస్తున్నాము.

**పోలీస్ కమీషనర్**
**విజయవాడ సిటీ.**